# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు




## పార్లమెంట్ గళం విప్పిన ఎంపీ కావ్య

- ఆర్థిక, విద్యా, పరిశోధనా నిధుల వివరాలపై మాట్లాడిన వరంగల్ ఎంపీ


2 లో



సంపుటి : 01 | సంచిక : 264 | వరంగల్ | మంగళవారం, 21 జూలై 2026 | పేజీలు : 02






# అమెరికాలో ఘనంగా టీటీఏ మెగా కన్వెన్షన్

- హాజరైన మంత్రి సీతక్క
- స్వాగతం పలికిన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** అమెరికాలోని నార్త్ కరోలినా రాష్ట్రం, షార్లెట్ నగరంలో నిర్వహిస్తున్న తెలంగాణ తెలుగు అసోసియేషన్ (TTA) మెగా కన్వెన్షన్ ఘనంగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) కు నిర్వాహకులు, తెలంగాణ ప్రవాస భారతీయులు ఆత్మీయంగా, ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రాజేందర్ రెడ్డితో పాటు TTA ప్రతినిధులు మంత్రి సీతక్కకు పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించారు. అనంతరం నిర్వహించిన "మీట్ అండ్ గ్రీట్ విత్ సీతక్క" కార్యక్రమానికి వందలాది మంది తెలంగాణ ప్రవాసులు హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమెరికాలో నివసిస్తున్న తెలంగాణ వాసులు అడిగిన పలు ప్రశ్నలకు మంత్రి సీతక్క ఓర్పుతో సమాధానాలు ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, రాష్ట్ర పురోగతిలో ప్రవాస తెలంగాణ ప్రజల పాత్ర, సామాజిక సేవా కార్యక్రమాలు, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై విస్తృతంగా చర్చ జరిగింది. సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలంగాణ ప్రజలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి, తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాలను అంతర్జాతీయ స్థాయిలో ప్రోత్సహిస్తున్న తెలంగాణ తెలుగు అసోసియేషన్ (TTA) చేస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. తెలంగాణ ప్రజల ఐక్యతకు, రాష్ట్ర అభివృద్ధికి ఇటువంటి వేదికలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ మెగా కన్వెన్షన్‌లో అమెరికాలోని వివిధ రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో తెలంగాణ ప్రవాసులు, TTA ప్రతినిధులు, సామాజిక సేవా సంస్థల నాయకులు, సాంస్కృతిక బృందాలు, ప్రముఖులు పాల్గొనడంతో కార్యక్రమం అత్యంత విజయవంతంగా సాగింది.

# గోరింటాకు సందడి

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** ఆషాడ వచ్చిందంటే చాలు గోరింటాకు గుర్తుకొస్తుంది. ఆషాడం గడిచేలోగా ఏదో ఒక రోజున గోరింటాకు పెట్టుకొని తీరాలంటూ పెద్దలు చెప్పిన మాటలను గుర్తు చేస్తూ పాలకుర్తి మండల కేంద్రంలో శ్రీ వినాయక ఉత్సవ కమిటీ మహిళలు మైదాకు పెట్టుకొని సాంప్రదాయ దుస్తులలో సందడి చేశారు. గోరంట పెట్టుకోవడం సాంప్రదాయానికి ప్రతీక. అందంతోపాటు ఆరోగ్యాన్నిస్తుంది. పండగ వాతావరణం లో గోరంట తెంపి, దడిచేతులు, పాదాలకు పెట్టుకొని అనాదిగా వస్తున్న సాంప్రదాయాన్ని మహిళలు పూర్తి చేశారు.






## WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745



పాలకుర్తి వాణి | 2 | epaper.palakurthivani.com
మన పల్లె.. మన ముచ్చట్లు | మంగళవారం, 21 జూలై 2026

# అమరులయాదిలో గీతన్నల చైతన్య యాత్ర

- 17వ తేదీ పాలకుర్తికి గీతన్నల బస్సు యాత్ర
- కేజీకేఎస్ జిల్లా కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** ఆగస్టు 2 నుంచి 18 వరకు జరిగే అమరుల యాదిలో గీతన్నల చైతన్య బస్సు యాత్రను జయప్రదం చేయాలని కేజీకేఎస్ జిల్లా కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య కోరారు. సంఘ అధ్యక్షుడు కమ్మగాన్ని పరుశరాములు గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పాలకుర్తి మండల కేంద్రంలో గౌడ సంఘం కార్యాలయంలో సంఘ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి మదర్ గౌడ్, సంఘ నాయకులతో కలిసి గీతన్నల చైతన్య యాత్ర వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం వచ్చి మూడు సంవత్సరాలు అవుతున్న గీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు కాలేదని అన్నారు. జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు నామకరణ చేయాలని కోరారు. సభ్యత్వం ఉన్న ప్రతి గీత కార్మికునికి ఎక్కడ ప్రమాదం జరిగిన ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని తెలిపారు. 17వ తేదీ పాలకుర్తి మండల కేంద్రంలోకి సాయంత్రం 6 గంటలకు వస్తున్న సందర్భంలో కల్లుగీత కార్మికులు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని అమరుల యాదిలో గీతన్నల చైతన్య బస్సు యాత్రను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం జిల్లా కమిటీ సభ్యులు నామాల యాదగిరి, తాళ్లపల్లి నరసయ్య టిసిఎస్ అధ్యక్షులు కమగాన్ని సారంగం పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే

## వైద్యులకు సన్మానం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పర్యావరణ పరిరక్షణలో భాగంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పాలకుర్తిలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్స్ డే సందర్భంగా వైద్య సేవల్లో విశిష్ట సేవలందిస్తున్న డాక్టర్ బుచ్చిరెడ్డి, డాక్టర్ లోహిత్, డాక్టర్ నరేష్లను, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షుడు పోగు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. సమాజానికి సేవలందిస్తున్న వైద్యులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, లయన్స్ జోన్ చైర్మన్ పన్నీరు సారంగపాణి, దేవసాని కృపాకర్, బజ్జూరు వేణుగోపాల్, ఎన్ నంగునూరి రవీందర్, నల్ల మాస రమేష్, తదితరులు పాల్గొన్నారు.






# 22న తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** అఖిల భారత రైతు సభ (ఎ ఐ కె యన్) జాతీయ కమిటీ పిలుపు మేరకు భారతీయ రైతుల ప్రయోజనాలు, దేశ సార్వభౌమాధికారాన్ని పరిరక్షించాలని కోరుతూ అమెరికా-భారత్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్ టి ఎ)కు వ్యతిరేకంగా తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య మాట్లాడుతూ రైతుల ప్రయోజనాలు, దేశ ఆహార భద్రత, ప్రభుత్వ కొనుగోలు వ్యవస్థలకు విఘాతం కలిగించే విధంగా ఉండే ఎలాంటి స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలనైనా కేంద్ర ప్రభుత్వం పునఃసమీక్షించాలని డిమాండ్ చేశారు. కనీస మద్దతు ధర (ఎం ఎస్ పి )కు చట్టబద్ధ హామీ ఇవ్వడంతో పాటు ప్రభుత్వ కొనుగోలు వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జూలై 22న తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించనున్న నిరసన కార్యక్రమాన్ని రైతులు, వ్యవసాయ కార్మికులు, యువత, ప్రజాస్వామ్యవాదులు, ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని రాపర్తి సోమయ్య పిలుపునిచ్చారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షులు బచ్చు శ్రీలత, కార్యదర్శి బెల్లి సంపత్,ముస్కు ఇంద్రారెడ్డి, నాయిని శ్రీను, పనికిర భాస్కర్, తోటకూరి నరసయ్య, వల్లాల శ్రీను, జ్యోతి దేవయ్య తదితరులు పాల్గొన్నారు.



# పార్లమెంట్‌లో గళం విప్పిన ఎంపీ కావ్య

**పాలకుర్తి వాణి, వరంగల్ :** కాకతీయ విశ్వవిద్యాలయం, దాని అనుబంధ కళాశాలలకు గత మూడేళ్లలో కేంద్రం అందించిన ఆర్థిక, విద్యా, పరిశోధన సహాయంపై వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కడియం కావ్య వివరాలు కోరారు. అలాగే పరిశోధన, మౌలిక వసతులు, అధ్యాపకుల అభివృద్ధి కోసం మంజూరైన, విడుదలైన, వినియోగించిన నిధుల వివరాలను వెల్లడించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈమేరకు వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అడిగిన ప్రశ్నకు సమాధానంగా కాకతీయ యూనివర్సిటీకి రూసా 2.0 పథకం కింద రూ.50 కోట్ల నిధులను ఆమోదించినట్లు కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి డా. సుకాంత మజుందార్ తెలిపారు. కాకతీయ యూనివర్సిటీ తెలంగాణలో కీలక విద్యా సంస్థ అని, విద్యార్థులకు మెరుగైన అవకాశాలు కల్పించాలంటే కేంద్ర ప్రభుత్వం మరింత సహకారం అందించాలని ఎంపీ కడియం కావ్య అన్నారు. నిధుల విడుదలతోనే బాధ్యత ముగిసిపోదని, వాటిని సకాలంలో పూర్తిగా వినియోగించి పరిశోధన, మౌలిక వసతులు, అధ్యాపకుల సామర్థ్యాల పెంపుకు ఉపయోగించాల్సిన అవసరం ఉందన్నారు. కాకతీయ యూనివర్సిటీకి మరింత కేంద్ర సహకారం అందేలా తన ప్రయత్నాలు కొనసాగిస్తానని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు.

# ఎన్పిడిసీఎల్ ఫోర్మెన్ జావీద్ కు సన్మానం

**పాలకుర్తి వాణి, జఫర్‌గడ్ :** ఘనపూర్ సబ్ డివిజన్ పరిధిలోని జాఫర్గడ్ ఏఈ కార్యాలయంలో విద్యుత్ శాఖలో గత 34సంవత్సరాలనుండి వివిధ హోదాలో చురుకుగా పనిచేస్తూ 35వ సంవత్సరంలోకి అడుగుబెట్టిన సందర్భంగా ఫోర్మెన్ మోహమ్మద్ జావీద్ ను ఘనపూర్ ఆపరేషన్ ఏడిఈ పాల్వాయి రణధీర్ రెడ్డి సమక్షంలో విద్యుత్ సిబ్బంది శాలువాతో సన్మాణించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జాఫర్గడ్ ఏఈ ఎం.కరుణాకర్,నర్మెట్ట ఏఈ మెట్టురామ్, లైన్ ఇన్స్పెక్టర్ ఆనంద్,బాలు,గుత్తేదార్ హరీష్,అసిస్టెంట్ లైన్మెన్లు ప్రభాకర్,కుమార్,వాసు,శ్రీను,రంజిత్,అన్మ్యాండ్ వర్కర్స్ కృష్ణ,చంద్ర మౌళి,రమేష్,రాజు,సోమన్న సాయి,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఎంజీఎంను సందర్శించిన వరంగల్ సీపీ



**పాలకుర్తి వాణి, వరంగల్ :** వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత సందర్శించారు. యం.జి. యంకు చేరుకున్న పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ అవుట్ పోస్ట్ సందర్శించి సిబ్బంది నిర్వహిస్తున్న విధులు, ఇక్కడికి వచ్చే మెడికో లీగల్ కేసులకు సంబంధించి ఏవిధమైన చర్యలు చేపడుతున్నారు. వీటికి సంబందించి వివరాలను నమోదు చేసే రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీలించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మత్తు పదార్థాలకు బానిసలుగా మారిన యువతకు చికిత్స అందిస్తున్న డి అడిక్షన్ కేంద్రాన్ని సందర్శించారు. ఈ కేంద్రంలో మత్తు పదార్థాలకు అలవాటు పడిన యువతను సాధరణ స్థితికి తీసుకవచ్చేందు.. వైద్యులు అందిస్తున్న చికిత్స విధానాన్ని వైద్యులు పోలీస్ కమిషనర్ కు వివరించారు. ఈ సందర్భంగా యం.జి.యం పరిసరాలను పరిశీలించిన పోలీస్ కమిషనర్ హాస్పటల్ కు సంబందించి ప్రధాన మార్గంతో పాటు, వాహన పార్కింగ్ ప్రదేశాలు, స్థలాల్లో సిసి కెమెరాల ఏర్పాటుపై సంబందించిన అధికారులకు పలు సూచనలు చేశారు.

# శానిటరి హౌస్ కి శంకుస్థాపన

**పాలకుర్తి వాణి, రఘునాథపల్లి :** రఘునాథపల్లి మండల కేంద్రంలో హనుమాన్ దేవాలయం ఎదురుగా మునుపటి బంజరు దొడ్డి స్థలంలో మూడు లక్షలతో చేపట్టే సానిటరీ హౌస్ కి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, గ్రామ సర్పంచ్ బొల్లం ఉమారాణి రాజీవ్ లు శంకుస్థాపన చేశారు. స్వచ్ఛభారత్ మిషన్ కింద చేపట్టే ఈ పనుల్లో స్త్రీ, పురుషుల కోసం వేరువేరుగా రెండు పబ్లిక్ టాయిలెట్స్ ని నిర్మించనున్నారు. దేవాలయానికి వచ్చే వారికోసం, స్థానిక ప్రజల కోసం ఇవి ఎంతో ఉపయోగపడతాయని వారు ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి,జడ్పీ ఇన్చార్జి సీఈవో సూరి ,ఎంపీడీవో శ్రీనివాస్, గ్రామ ఉపసర్పంచ్ దావరి యాకయ్య, పంచాయతీ కార్యదర్శి బాలకిషన్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాదె మహేందర్ రెడ్డి, స్థానిక దేవాలయ చైర్మన్ కూరెల్లి పెద్ద ఉపేందర్,మార్కెట్ డైరెక్టర్ ఎండీ. భాష్మియా, నామల బుచ్చయ్య, స్థానికులు బొట్ల రాజు,మహేందర్,మహిళా సంఘము ప్రతినిధి ఇమ్మడిశెట్టి అనిత, పూజారి తమ్మలి శ్రీనివాస్ గ్రామస్తులు పాల్గొన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341